తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
27 డిసెంబర్ 2024
పేజీలు : 08



# సంక్రాంతికి పేద ప్రజలకు కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

**రాష్ట్రవ్యాప్తంగా మొదటివిడతలో 4.50లక్షల ఇళ్లు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ములకలపల్లి, డిసెంబర్ 26 జనంసాక్షి:** సంక్రాంతికి పేద ప్రజల కానుకగా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయాబ్బాబు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలతో కలిసి సంజీవనగర్, వీకే రామవరం గ్రామాల మధ్య హైలెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని, గిరిజన నియోజకవర్గాలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభ్యర్థన మేరకు మరికొన్ని ఇందిరమ్మ ను కేటాయించే ఆలోచన చేస్తున్నామన్నారు. అదనంగా ఇళ్లను కేటాయించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుని తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థనకు అనుగుణంగా ఇండ్లు కేటాయించి ఏజెన్సీ ప్రాంతానికి లబ్దిచేకూరుస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో పార్టీలు, వర్గాలు, రాజకీయాలతో సంబంధంలేకుండా ప్రతిఒక్క పేదవానికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్రావు, అనుమోలు నర్సింహారావు, శెనగపాటి రవి, పాలకుర్తి రత్నభూషణం, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, పాలకుర్తి రవి, మరీదు నాగు, కొప్పుల రాంబాబు, మడకం శ్రీనివాస్, సురచి రాజేష్, గుంట్రు సాయి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిని దర్శించుకున్న మంత్రి సీతక్క



**పాల్వంచ, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానము అయిన పెద్దమ్మగుడిని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దర్శించుకున్నారు. ఈ క్రమంలో అమ్మవారిని దర్శించుకున్న సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. కాగా ముందుగా సాంప్రదాయ బద్ధంగా ఆలయ కార్యనిర్వమణ అధికారి రజీకుమారి, వేద పండితులు, అర్చకులు, రుత్వికులు మంత్రి సీతక్కను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం వేద ఆశీర్వచననాలు అందజేసి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

**2వరోజు వైభవంగా పవిత్రోత్సవాలు:**
పెద్దమ్మగుడిలో 2వ రోజైన గురువారం పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో గురువారం గణపతిపూజ, పుణ్యవచనంతో పాటు అమ్మవారికి 108 సువర్ణపుష్పములతో సువర్ణపుష్పార్చన, చండీహెూమంను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.



# చండూర్ రెవెన్యూ డివిజన్‌లో ఆగిన కళ్యాణ లక్ష్మి చెక్కులు..

- ఒక్క చండూర్ డివిజన్లో ఆగడం వెనక కారణమేంది?
- సాంకేతిక కారణమా.. అధికారుల అసమర్ధత నా?
- ఎదలకు వందవలసిన సంక్షేమ పథకాలపై అధికారుల అలసత్వం

మర్రిగూడ, డిసెంబర్ 26, (జనంసాక్షి) నల్లగొండ జిల్లా చండూర్ రెవెన్యూ డివిజన్ లో ఆగిన కళ్యాణ లక్ష్మి చెక్కులు... రాష్ట్రంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుంటే మునుగోడు నియోజకవర్గంలోని చండూర్ రెవిన్యూ డివిజన్ పరిధిలో మాత్రం చెక్కుల పంపిణీ జరగడం లేదు, అధికారుల అలసత్వం వలన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లబ్ధిదారుల డబ్బులు పక్కదారి పట్టాయి, అధికారుల తప్పిదం వలన లబ్ధిదారులకు ఎప్పుడో రావాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం డబ్బులుఅధికారులు అసమర్థత వలన వేరే డిడిఓ అకౌంట్ లోకి మళ్ళించబడ్డాయి, బీసీ లబ్ధిదారుల డబ్బులు మాత్రం ప్రభుత్వ నుంచి విడుదలైన చెక్కులు పంచకుండా అధికారులు నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు, ఒక్క మర్రిగూడ మండలంలోని బీసీ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 130 చెక్కులు రావాల్సి ఉంది, ప్రభుత్వం నుంచి విడుదలైన చెక్కులను వెంటనే విడుదల చేయవలసిన అధికారులు ఈ చెక్కులను ఆపడం వెనుక గల కారణం ఏమిటో తెలియడం లేదు.



**ఆర్డీవో వివరణ**

**శ్రీదేవి, చండూర్ ఆర్డీవో**

కళ్యాణ లక్ష్మి పథకం బిల్లులు చేసి పంపినాము, బీసీ లబ్ధిదారుల బిల్లులు మంజూరైనాయి, కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ బిల్లులు వేరే డిడిఓ అకౌంట్లో తప్పుగా జమైనాయి, పై అధికారులకు ఈ విషయాన్ని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినాము, ఆ డబ్బులు తిరిగి వచ్చిన వెంటనే కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేస్తాము





ఆంధ్రప్రదేశ్ మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సినీ పరిశ్రమ ముఖ్యులు, ఆర్యవైశ్య మహాసభ నాయకులతో కలిసి నూతన వధూవరులు శ్రీఆర్యాపాన్య, వెంకటశ్రీ నలిన్‌ను ఆశీర్వదించ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరె లక్ష్మణ్..

# సమగ్ర శిక్ష ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి



**టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**

**బుటారి రాజు**

భద్రాచలం, డిసెంబర్ 26 (జనం సాక్షి): ఎన్నో ఏళ్లుగా గిరిజన విద్యారంగఅభివృద్ధి కోసం పని చేస్తూ తమ సమస్యలపై సమ్మె చేస్తున్న గిరిజన సంక్షేమ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్, సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ ముందు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టిలు) నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతూ.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనం తో పని చేయవలసి వస్తుందని, జీతాల చెల్లింపులు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించబడకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా వీరికి సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. వీరిని చర్చలకు పిలిచి పరిష్కరించక పోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పేరుతో ప్రభుత్వం బెదిరించడం సరికాదని, రెగ్యులర్ ఉపాధ్యాయులు కూడా వీరి సమస్యలపై స్పందించి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో ఐటీడీఏ ఏపీవో జనరల్ భీమ్రావు మృతి

భద్రాచలం, డిసెంబర్ 26 (జనం సాక్షి):



ఐటీడీఏ ఏటూర్ నాగారం కార్యాలయంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ గా పని చేయుచున్న కనక భీమ్ రావు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం మృతి చెందారని భద్రాచలం ఐటీడీఏ ఏపీ ఓ జనరల్ డేవిడ్ రాజ్ గురువారం తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో వైద్య సేవలు పొందుతున్నాడని బుధవారం నాడు రాత్రి కొమరం భీం జిల్లా వాంకిడి మండలం బొంబార గ్రామంలోని తన స్వగృహంలో మృతి చెందారన్నారు. ఏపీఓ భీమ్రావు మరణ వార్త తెలియగానే భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోనీ యూనిట్ అధికారులు సిబ్బంది భద్రాచలం ఐ టి డి ఏ లో పనిచేసిన గత స్మృతులను నెమరు వేసుకొని శోకసముద్రంలో మునిగిపోయి వారి కుటుంబ సభ్యులకు ఫోన్లో తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

భద్రాచలం డిసెంబర్ 26 )జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదాం వీరయ్య గురువారం భద్రాచలం డివిజన్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత కటుకూరి సుబ్బారావు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన బోడబట్ల జగదీష్ సంవత్సరికం కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్, టీపీసీసీ మీడియా %ు% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, మండల వైస్ ఉపాధ్యక్షులు హరికృష్ణ, నటరాజ స్వామి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అప్పల రెడ్డి, డింగి సందీప్ రెడ్డి, కోళ్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, కొంపెల్లి మహేష్, అనంతుల రమేష్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు..

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు -బి అయోధ్య**

**ఎందరో త్యాగాల, పోరాటాలకు చిహ్నమే ఈ ఎర్రజెండా**

**భవిష్యత్తు తరాలకు పునాదిగా పోరాటాలకు సిద్ధం కావాలి**

మణుగూరు, డిసెంబర్ 26 (జనం సాక్షి): సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మణుగూరు మండలం పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి. బొగ్గుముఠా గుమస్తాల సంఘం, లెనిన్ నగర్ బాపనకుంట మణుగూరు మండలంలోని గ్రామ గ్రామాన సుమారు 50 పతాకాలను ఎగురవేసి ఉత్సవాలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ(సీ పీ ఐ)1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని అన్నారు.ఆనాడు దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించిందని జైలుకు కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం దేశంలో అంతరాలు లేని సమాజం కావాలని అంటరానితనం నిర్మూలించాలని ,దున్నేవానికే భూమి కావాలని, భూసంస్కరణలు తీసుకురావాలని అనేక ఉద్యమాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణలో రజాకారులను తుదిమిట్టించడానికి తెలంగాణ సాయుధ పోరాటం నడిపి సుమారు 4500 మంది ప్రాణత్యాగం చేశారని ,వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొన్న పార్టీ సిపిఐ అన్నారు. అధికారం ఉన్నా ,లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా నేనని వారన్నారు. కార్మికులు కర్షకులు పేదవాళ్ల కోసం పుట్టిన పార్టీయే సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు అందరూ ఇంట్లో పండగ లాగా జరుపుకోవాలని.











కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి ,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, వై రాంగోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, పాయల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ బాడిస సతీష్, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ జక్కుల రాజబాబు, కార్యవర్గ సభ్యులు కనితి సత్యం, వజ్రా వెంకటేశ్వర్లు,మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగని సమ్మక్క దుబ్బాకనిర్మల, సుజాత, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాల సత్యనారాయణ ,సురేందర్ రెడ్డి, శీను , తోపుడు గోవిందు కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, భీమరాజు కృష్ణ, ధండగుల బాబు ,కణతాల కోటయ్య, ప్రవీణ్, సురేందర్, వీరన్న, మంద కోటి, యనమల సుధాకర్, గ్రామ శాఖ కార్యదర్శిలు, మహిళలు యువకులు ఈ జెండా పండుగలో పాల్గొన్నారు.



## రామయ్య సేవలో ఎంఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ముక్తా శ్రీనివాసులు

భద్రాచలం డిసెంబర్ 26 (జనం సాక్షి):


భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ని గురువారం హైదరాబాద్ రెడ్ హిల్స్ లో ఉన్న ప్రఖ్యాత (ఎం ఎన్ జె) మెహదీ నవాబ్జాంగ్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ అంకాలజిస్ట్ ఎందరో రోగుల ప్రాణప్రదాత డాక్టర్ ముక్తా శ్రీనివాసులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూల వరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న భద్రుని కోవెలను, లక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిని, ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆ తదుపరి స్వామివారి నిత్య కళ్యాణం లో పాల్గొని, వేదపండితుల వేదా శీర్వచనాలు అందుకున్నారు. ఆయన వెంట వారి సతీమణి ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ సిహెచ్ భవాని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన వరంగల్ క్రాస్ రోడ్డు..

**ఎర్రని రెపరెపలు, కామ్రేడ్స్ హర్షధ్వనుల నడుమ నూతన గద్దె ఆవిష్కరణ..**

ఖమ్మం రూరల్, డిసెంబర్ 26:(జనం సాక్షి ) రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో (భారత కమ్యూనిస్టు) సి.పి.ఐ పార్టీ శతవసంతాలను పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన గద్దె ఆవిష్కరణ వేడుక ఎర్రని రెపరెపలు, కామ్రేడ్స్ హర్షధ్వనుల నడుమ బుధవారం అట్టహాసంగా జరిగింది. సుమారు 26 అడుగులు పైలాన్ పై ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన కేకును సిపిఐ సీనియర్ నాయకులు వెంపటి చిన్న కృష్ణమూర్తి తో కలిసి ఆయన కట్ చేశారు. శత వసంత వేడుకలు ఉట్టిపడేలా వరంగల్ క్రాస్ రోడ్, డిబిఆర్ సర్కిల్ ను ఎర్రజెండాల రెపరెపలు, తోరణాలతో అలంకరించారు. వీటితోపాటు కామ్రేడ్స్ ధరించిన ఎర్రచొక్కాలతో ఆ ప్రాంతమంతా ఎరుపు రంగును పులుముకుంది. దీంతో కామ్రేడ్స్ ఎర్రకోటలో మరో మారు తమ సత్తా ఏంటో నిరూపించారని చెప్పాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, ఖమ్మం రూరల్ మండల సమితి సభ్యులు, యువజన సంఘం సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

చిట్యాల డిసెంబర్ 26(జనంసాక్షి):
చిట్యాల పట్టణంలో చెరుపల్లి శ్రీనివాస్-అనిత కుమార్తె వివాహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విచ్చేసి నూతన వధూవరుల ఆశీర్వదించారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి సీతక్కకు పంచాయతీ వర్కర్స్ యూనియన్ వినతి

ములకలపల్లి, డిసెంబర్ 26 జనంసాక్షి:
మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. మండల పర్యటనలో భాగంగా సీతక్క గ్రామానికి రావడంతో విషయం తెలుసుకున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిక్కుల శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, జేఏసీ నాయకులు గద్దల మహేష్, చిటికె రామకృష్ణ, రుక్మధరావు, ఒగ్గెల ధారయ్య, వెల్కం రాఘవులు, వర్సా పాట్టి, కుంజా శ్రీనులు కలిసి సమస్యలు వివరించి న్యాయం చేయాలని ఆ వినతిలో కోరారు. దీనికి స్పందించిన మంత్రి సీతక్క గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో పర్యటించిన వైరా ఎమ్మెల్యే

### రైస్ మిల్‌కు శంకుస్థాపన, కిస్మస్ వేడుకలకు హాజరు



కారేపల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి):
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గురువారం కారేపల్లి మండలంలో పర్యటించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ రాంమూర్తి నాయక్ నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్ శంకుస్థాపన వేడుకలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తో కలిసి పాల్గని భూమి పూజ చేశారు. రైస్ మిల్ యాజమాని బానోత్ రాంమూర్తిని శుభాకాంక్షలు తెలిపారు. కారేపల్లిలో ఏర్పాటు చేసిన కిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గని కిస్మక్ కేక్ కట్ చేసి క్రిస్టియాన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కిస్మస్ విందును ప్రారంభించారు. నానునగర్‌తండాలో మాజీసర్పంచ్ మాలోత్ రాంజీ కుమార్తె ప్రణిత చెవులు కుట్టు వేడుకలో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పాల్గని చిన్నారిని ఆశీర్వదించారు. కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఇమ్మడి తిరుపతిరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ దేవ్లానాయక్, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, ఎండీ.యాకూబ్ అలీ, పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ భీముడు, సురేందర్‌మనియార్, వాంకుడోత్ గోపాల్, తాజుద్దీన్, బోడ సెట్‌రాం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఘనంగా స్వాతి నక్షత్రాన ఆలయ ప్రదక్షిణ

రామన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి):
పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లకి సేవ నిర్వహించారు. ఆలయంలో పూజారులు గోవర్ధన చార్యులు ,శశిధర్ స్వామి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతం సేవలు, 5 గంటల 30 నిమిషాలకు స్వామివారి ఆరాధన, 6 గంటలకు తిరుప్పావై, 6 గంటల 30 నిమిషాలకు గీతా పారాయణం నిర్వహించారు. స్వాతి నక్షత్రము సందర్భంగా అఖండ జ్యోతిని వెలిగించి 21 మారు పెరమాల్ సుదర్శన చక్రముతో భక్తులు ఆలయ ప్రదక్షిణము చేశారు. గోదా అమ్మవారి రథ పూజ కార్యక్రమంలో కొత్త మాస్ భవాని నవీన్, గంజి లావణ్య నరేష్, పెండెం రూప దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, ఉపాధ్యక్షులు కొంపెల్లి సుమలత, గంజి నరేష్, కోశాధికారి కోట సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు శీల నాగభూషణం, సోమ నరసింహ చారి, జినుకల నరసింహ, కొత్త మాస్ భవాని నవీన్, సాల్వేర్ నాగరాజు, గౌరవ సలహాదారులు జెల్లా వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, భక్తులు ఉమారాణి, కవిత,జాల శేఖర్ రెడ్డి , సుధాకర్ , పురుషోత్తం , ప్రవీణ్, గణేష్, మల్లేష్, నరసింహ మరియు భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు



చింతలపాలెం (జనంసాక్షి) సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపాలెం కాపు సంఘం మండల అధ్యక్షులు ఎర్రబాటి సీతారామయ్య,దొండపాడు గ్రామ కాపు సంఘం అధ్యక్షులు కాసర్ల ఏడుకొండలు, ,మాజీ సర్పంచ్ దేశాల పద్మ దశరథరామయ్య,మాజీ ఎంపిటిసి తోట సంధ్య శేషు,మాజీ వార్డ్ నెంబర్ ఎర్రబాటి సుజాత శ్రీనివాసరావు,అమరావతి సుబ్బారావు,దాసరి నాగశేఖర్,పిన్ని శ్రీను,దాసరి కరుణాకర్,ముద్దం శెట్టి వెంకటేశ్వర్లు,రామిశెట్టి సురేష్,మందాల రాము,అందే వెంకటేశ్వర్లు మరియు రంగా అభిమానులు,మహిళా సోదరీమణులు, ఇతరులు పాల్గొన్నారు.





## మర్రిగూడ లో బెల్ట్ షాపులు తగ్గేదే లేదు..

**బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నది మహిళలు.. కేసులు మాత్రం మగవారిపై..**

**వైన్ షాపు నుండి నేరుగా మద్యం కొనుగోలు చేస్తున్న మహిళా మణులు**

**నిత్యం మండల వ్యాప్తంగా ఏదో ఒక చోట పట్టు బడుతున్న మద్యం**

**గుట్టు చప్పుడు కాకుండా మద్యం విక్రయాలు..**

మర్రిగూడ, డిసెంబర్ 26,( జనంసాక్షి)
మర్రిగూడ మండలంలో బెల్ట్ షాపులు తగ్గేదే లేదులే.... అన్న రీతిలో జోరుగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి, మర్రిగూడ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నది అధికంగా మహిళలే, పోలీసులు వైన్స్ షాప్ పై నిఘా పెంచడంతో లో మహిళలే నేరుగా వైన్స్ షాపుకు వెళ్లి మద్యం కొనుగోలు చేసి గ్రామాలలో విక్రయిస్తున్నారు, ఒకవేళ పట్టుబడితే ఆ కేసు మగవారిపై వేస్తున్నారు, మర్రిగూడ మండల వ్యాప్తంగా నిత్య మీదో ఒకచోట బెల్టు షాపులలో మద్యం పట్టుబడుతూనే ఉంది, ఎన్ని కేసులు చేసిన బెల్ట్ షాప్ లలో మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదు, మర్రిగూడ మండలం నుండి కాకుండా పక్క మండలాలైన యాచారం, చింతపల్లి మండలాల నుండి ఎక్కువ మొత్తంలో మద్యం తీసుకువచ్చి గ్రామాలలో విక్రయిస్తున్నారు,

## మానవత్వాన్ని చాటుకున్న వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

### బీహార్ మహిళా అంత్యక్రియలకు సంపత్ రెడ్డి సహకారం



హుజూర్ నగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి): బతుకుతెరువు కోసం ఊరు కాని ఊరు వచ్చి జీవనం సాగిస్తున్న బీహార్ కు చెందిన జితేందర్ హుజూర్ నగర్ పట్టణంలోని బస్తాల కంపెనీలో వర్కర్ గా పనిచేస్తున్నాడు. ఆయన భార్య జయంతి దేవి గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించింది. అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక ఏమి చేయాలో తెలియక నిసాయ స్థితిలో ఉన్న బీహార్ వ్యక్తికి పట్టణానికి చెందిన వెన్నం ప్రసాద్ స్పందించి విషయాన్ని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డికి తెలియపరచడంతో వెంటనే స్పందించిన సంపత్ రెడ్డి పనిచేసే యజమాన్యంతో ఫోన్ ద్వారా మాట్లాడి అంతే క్రియలకు అయ్యే ఖర్చులను యజమాని సహకారం తో ఏర్పాటు చేయడం జరిగింది. జితేందర్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మానవత దృకృథంతో జితేందర్ ను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. సహకరించిన అబ్దుల్ సమీద్ యజమాని నిర్వాహకులకు, వైస్ చైర్మన్ సంపత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ కె చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో నూతనంగా ఆర్ కె చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు మామిడి వెంకట్, మామూనురి రమేష్, వేల్పుల రవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత మూడేళ్లుగా జిల్లా కేంద్రంలో ఆర్ కె మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను విజయవంతంగా నిర్వహిసు న్నట్లు తెలిపారు.చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు నూతనంగా పిల్లల ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, అనుభవం కలిగిన డాక్టర్ చే చిన్నారులకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు.సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకొని ఆదరించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో రైతుల సంక్షేమమే ప్రధమ ప్రాధాన్యత..

చిట్యాల డిసెంబర్ 26 (జనంసాక్షి):
రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలానికి సాగునీటినందించే పిల్లాయిపల్లి,ధర్మారెడ్డిపల్లి కాల్వల విస్తరణ నిర్మాణాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం 224 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయటం పట్ల హరిస్తూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్లెక్సికి నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పెండింగ్లో ఉన్న కాల్వ మరమ్మత్తులకు నిధులు మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య.ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం. చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ,పట్టణ అధ్యక్షుడు జడల చిన మల్లయ్య, వెలిమినేడ పిఎసిఎస్ చైర్మన్ రగుమా రెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజి రెడ్డి మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, నాయకులు వనమా వెంకటేశ్వర్లు,పాటి మాదవరెడ్డి, బెల్లి సత్తయ్య,అంతటి వెంకటేష్ గౌడ్, అంజయ్య. దుబ్బ కుమారస్వామి, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, దొర్నాల రామచంద్రం, కోనేటి యాదగిరి, ఇబ్రహీం. బొబ్బల రాంరెడ్డి, రుద్రారపు శ్రీను పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్**



హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 26 (జనంసాక్షి ): వ్యవసాయ కూలీలకు రూ .12 వేల భరోసాకు నిబంధనల ఆలోచన విరమించుకోవాలని, గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కూలీల సమస్యలు తెలుసుకుని ఆయన మాట్లాడుతూ 100 రోజుల ఉపాధి పని చేసిన జాబు కార్డుదారులను మాత్రమే ప్రభుత్వం కల్పించే వ్యవసాయ కూలీల భరోసాకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం విచారణ ఇవ్వాలని, లబ్ధిదారులను కుదించే ఈ చర్యలకు స్వస్తి చెప్పి గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో అఖిలపక్షం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరితో పాటు కూలి పని చేసుకుని బ్రతికే పేదలందరికి అర్హులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డు, జాబు కార్డు, నెంబరు బ్యాంక్ అకౌంట్ లింకు పేరుతో వేలాదిమంది పేదలు జాబు కార్డును రద్దు చేశారు. దీనివలన అనేకమంది పేదలు పనికి దూరం అయ్యారని, పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడింగ్ ఆన్లైన్ మాస్టర్ పేరుతో ఇంటర్నెట్ సపోర్టు చేయని దగ్గర పని చేసిన కూలీలకు కూడా మాస్టర్ వేయకుండా పనికి రాలేదని రికార్డులు తయారుచేసిన ఘటనలే ఎక్కువగా ఉన్నాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మీద పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశాలు ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తేనె. లింగమ్మ, కనుకుట్ల. రాంబాయి, చలి కంతి. మంగమ్మ, కనుకుట్ల. అరుణ, దూబ .రమణ, తేనె. పద్మ, మైల బోయిన. నాగమ్మ, కందుల నాగమణి, తేనె .రాధ, తేనె. లక్ష్మి, చెలికంటి. బాల సైదులు, బుద్ధి .బాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# మజీద్ భాయ్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

హుజూర్ నగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి):
పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు (హాజీ) ఎం.ఏ అబ్దుల్ మజీద్ ఇటీవలే గుండె నొప్పితో అవస్థకు లోనైనారు. హాస్పటల్లో ఉన్నప్పుడే రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. పది రోజులు హైదరాబాదులో హాస్పటల్లో చికిత్స తీసుకొని క్షేమంగా గురువారం తన స్వగృహానికి విచ్చేసిన ఎంఎ మజీద్ ని ను టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, మాజీ సర్పంచ్ గొట్టే రామయ్య, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య లు పరామర్శించి ఆయన ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మజీద్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కొద్దికాలం విశ్రాంతి తీసుకుని, మళ్లీ ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి ప్రజలకు సేవలందించాలని అధైర్యపడవద్దని వారు ఈ సందర్భంగా ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బొడ్డు గోవిందరావు, పాశం రామరాజు, రామ్మూర్తి, దొంతగాని జగన్, ఎస్కే ముస్తఫా, బంటు సైదులు, ఎస్ కే ఉద్దండు సాహెబ్, ఎస్కే రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ గ్రంథాలయానికి బైబిల్ బహుకరణ



రామన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి): మండలంలోని వెల్లంకి గ్రామంలోని కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయానిక క్రిస్మస్ పండుగ సందర్భంగా రామన్నపేట సియోను గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో బైబిల్ ను బహుకరించారు. పాస్టర్ రేపాల ప్రకాష్ గుప్తా మరియు కమిటీ సభ్యులు ప్రభు వర కుమార్, అబ్రహం కుమార్, దైధ జేమ్స్,సిజికియా, జెస్సీ మార్టిన్, కృష్ణమూర్తి, కడియం డేవిడ్ లు ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయమును గురువారం సంద ర్శించి వారిని శాలువాతో సత్కరించి గ్రంథాలయానికి ప్రపంచంలో ప్రధమ ముద్రణ పుస్తకం బైబిల్ ను బహుకరించినట్లు తెలిపారు.

# పశువుల కొట్టం దగ్ధం..50వేల ఆస్తి నష్టం..

తుంగతుర్తి డిసెంబర్ 26 (జనం సాక్షి)
గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేసిన సంఘటన మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వర్ధిల్లి మంగయ్య గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో పశువుల కొట్టం ఉంది. ఇటీవల అక్కడనే ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు దీంతో ఇంటికి అవసరమైన దర్వాజాలు. కిటికీలు తలుపులు పశువుల కొట్టంలో భద్రపరిచాడు. గుర్తుతెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేయగా అందులో ఉన్న ఇంటి నిర్మాణం కోసం భద్రపరిచిన తలుపులు దర్వాజాలు కిటికీలు తోపాటు ఎడ్ల బండి పూర్తిగా దగ్ధమైంది ఈ మేరకు తనకు 50 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపాడు బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు





# ఆర్ కె చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో నూతనంగా ఆర్ కె చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు నిర్వాహకులు మామిడి వెంకట్,మామూనురి రమేష్ వేల్పుల రవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్లుగా జిల్లా కేంద్రంలో ఆర్ కె మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు నూతనంగా పిల్లల ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉన్నాయని, అనుభవం కలిగిన వైద్యుడిచే చిన్నారులకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకొని ఆదరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలో నరసింహ కళ్యాణ మహోత్సవం

**గోశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమం**



నల్లగొండ రూరల్,డిసెంబర్ 26, (జనంసాక్షి)
గోశాలలో నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. గోశాల ప్రత్యేక పూజా కార్యక్రమంలో,ధనుర్మాసంలో స్వాతి నక్షత్రం,సఫల ఏకాదశి సందర్భంగా శివుడికి,లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకం,లక్ష్మీనరసింహ సుదర్శన హెూమం స్వామి వారి కళ్యాణాన్ని పానగల్ లోని శ్రీ శంకర గోశాలలో ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ,శ్రవణ్ లుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గణేష్,హరి శ్రీనివాస్ ప్రవళిక భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గోపూజలు నిర్వహించారు.

# ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి:కే సౌందర్య

చిట్యాల డిసెంబర్ 26(జనం సాక్షి):ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని నల్లగొండ జిల్లా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్పెషల్ మొబైల్ కోర్టు కే సౌందర్య అన్నారు. చిట్యాల పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్సుడ్ వుండ్ హిల్లింగ్ క్లీనిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు. అనంతరం డాక్టర్ కె వి ఎన్ ఎస్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఆస్పత్రిలో గ్రామీణ ప్రజలకు కాళ్ల వాపులు కాలిన గాయాలకు పుండ్లు డయాబెటిక్ వంటి వ్యాధులకు అత్యాధునిక చికిత్స అందించి రోగికి నొప్పి లేకుండా వైద్యం చేయడం జరుగుతుందని గ్రామీణ ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# అసమాన త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ

## నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి



నలగొండ రూరల్, డిసెంబర్ 26, (జనంసాక్షి): పీడిత ప్రజలపక్షంగా రైతు కార్మిక వర్గపక్షపాతిగా నిలబడి అసమాన త్యాగాలతో సిపిఐ పార్టీ నిర్మితమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్యం పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులని అన్నారు. భూ సమస్యను ఎజెండగా చేసుకొని లక్షలాది ఎకరాలు ప్రజలకు పంచి దళిత గిరిజన వర్గాల హక్కుల కోసం పోరాడి ఈ100 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం సాగించి ఆర్థిక అసమానతలు లేని దోపిడీ పీడన లేని నూతన సమాజం స్థాపనే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కార్పొరేట్ రాజకీయాల వల్ల చట్టసభలలో బలహీనంగా ఉన్న రాబోయే రోజుల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉంటదని అన్నారు. మతోన్మాదం పెచ్చరెల్లి దేశ సంపదని ఆదాని అంబానీ కార్పొరేట్ వర్గాలు దోచుకుంటున్నాయని, బిజెపి ఉపయోగపడే విధంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు. 100 సంవత్సరాల సిపిఐ సుదీర్ఘ ప్రయాణం లో డిసెంబర్ 30న నల్లగొండలో జిల్లా కేంద్రంలో శత వార్షికోత్సవాల సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు కమ్యూనిస్టులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశం ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.వీరస్వామి, బి నరసింహ, రమేషు, లెనిన్, ముత్యాలు, రమ, సుజాత, ప్రద్యుమ్నారెడ్డి, యూసప్, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాల చరిత్ర,పోరాటాల చరిత్ర ఎర్రజెండాది లొడంగి శ్రవణ్ కుమార్

### ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవాలు

చిట్యాల డిసెంబర్ 25(జనం సాక్షి)
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ గారు ఆవిష్కరించారు అనంతరం వారు సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి , ఎండి అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎండి జహంగీర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే .షరీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొలుగూరి లింగయ్య, దండిగ నరసింహ గీతా కార్మిక సంఘం గుండాల సత్తయ్య, సిపిఐ సీనియర్ నాయకులు దేశగోని బాలరాజు, దేవేందర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## 41 రోజులుగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం

### విజిలెన్స్ డిఎస్పి రవీందర్

నల్లగొండ రూరల్,డిసెంబర్26, (జనంసాక్షి)
41 రోజులు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని విజిలెన్స్ డీఎస్పీ రవీందర్ అన్నారు. గురువారం స్థానిక పద్మావతి కాలనీలోనీ నారాయణదాసు వెంకన్న,అరుణ దంపతులు 41 రోజులుగా అయ్యప్ప పూజలు నిర్వహించి,ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాములకు ప్రతినిత్యం అన్నదానం నిర్వహించడం అందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా భజనలు,అయ్యప్ప పాటలతో ఉత్తేజపరిచారు. నిత్య అన్నదానం చేసిన వెంకన్న దంపతులను డీఎస్పీ, గురుస్వాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి,గురు స్వాములు మారోజు కాళిదాసు,మాచర్ల శ్రీనివాస్, మోత్కూరు బ్రహ్మచారి, నా రోజు నరసింహ,సంజీవ, మల్లన్న, అశోక్,నవీన్,సైదులు, అఖిల్, అరుణ, శోభ, రజిత, రేఖ, చంద్ర, మణికుమార్,మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## తోపుచర్ల లో వృద్ధులకు,వితంతులకు చీరెల పంపిణి

### గెత్సేమనే ప్రార్థనమందిరం వ్యవస్థాపకులు వేముల.రాము-జెకర్యా,శిరీష-ఎలిజబెత్

మాడ్గులపల్లి,డిసెంబర్ 26(జనంసాక్షి):
మాడ్గులపల్లిమండలం తోపుచర్ల గ్రామంలోని గెత్సేమనే ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు దైవజనులు వేముల.రాము-జెకర్యా,శిరీష- ఎలిజబెత్, దంపతుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వృద్ధులకు, వితంతులకు చీరెల పంపిణిచేశారు. అనంతరం గెత్సేమనే ప్రార్థనమందిరం వ్యవస్థాపకులు వేముల.రాము-జెకర్యా,శిరీష-ఎలిజబెత్ మాట్లాడుతూ యేసు క్రీస్తుఆశీస్సులు అందరు పొందుకోవాలని, సుఖసంతోషాలతో ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో దైవజనులు వేముల రాము- జెకర్యా, శిరీష-ఎలిజబెత్,కుమారులు వేముల ఇస్సాక్,వేముల జోసెఫ్,వేముల. బెంజిమెన్, తోపుచర్ల గెత్సేమనే ప్రార్థన మందిరం సంఘ సభ్యులు టీ.రాజు, కే.పరమేష్, కే.శ్రీను, బి.సైదులు,వి.నవీన్, జి.రాములు, సిఎచ్ ఎలీషా, సిఎచ్. రాజు, పి.రవికుమార్,యం.సుదర్శన్, జి.వసంత్, డా.ఎలీషా, బొప్పని అనూష,సైదులు, గుంజ సైదులు నిమ్మల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధిక సహాయం అందజేసిన అంతటి పారిజాత నరసింహ గౌడ్

చిట్యాల డిసెంబర్ 26(జనం సాక్షి)
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బెర్ద లింగమ్మ సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అమే కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డ్ సభ్యులు ఏనుగు పద్మారెడ్డి,ఆంజనేయ స్వామి మాజీ చైర్మన్ గోలి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి మహేష్ చింతకింది వెంకటేష్, గోలి నరేష్ దొండ యాదయ్య ఆరూరి పాండు గోలి ఆంజనేయులు వట్టిపెల్లి మల్లేష్ బైకానీ మహేష్ గుర్రం ఆంజనేయులు మిరియాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మాతృవియోగం

### నివాళ్లర్పించిన సిపిఎం నాయకులు



మాడ్గులపల్లి, డిసెంబర్ 26 జనం సాక్షి : తెలంగాణ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ గురువారంమృతి చెందడం జరిగింది. అల్లుబెల్లి భాగమ్మ మృతదేహానికిపలువురుసిపిఎం నాయకులు ప్రముఖులు భాగ్యమ్మ మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతురాలి స్వగ్రామం మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చర్లగూడెంలో నిర్వహించిన అంతిమదాహణసంస్కర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి. వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు డా.మల్లు గౌతమ్ రెడ్డి,పాదూరు శశిధర్ రెడ్డి,వినోద్ నాయక్ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్,పఠాని శ్రీను,కుంచం మమత తదితరులు పాల్గొన్నారు.

## పందిరి జనార్ధన్ రెడ్డి మృతి బాధాకరం

### -నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



చందంపేట జనం సాక్షి డిసెంబర్ 26 చందంపేట మండలం ముదుదండ్ల గ్రామానికి చెందిన పందిరి జనార్ధన్ రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ముదుదండ్ల గ్రామంలో పందిరి జనార్ధన్ రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... పందిరి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పందిరి జనార్ధన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్ రెడ్డి,మండల కార్యదర్శి కేతవత్ శంకర్ నాయక్,తదితరులు ఉన్నారు.

## దరఖాస్తులపై జిఎస్టి విధించడాని ఉపసంహరించుకోవాలి: డివైఎఫ్ఐ



చిట్యాల డిసెంబర్ 26 (జనం సాక్షి): కేంద్ర ప్రభుత్వము ఉద్యోగ దరఖాస్తులపై జిఎస్టి విధించడాని ఉపసంహరించు కోవాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రము అందజేసి నిరసన తెలియజేశారు. అనంతరము డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు జిట్టా రమేష్,వడ్డగాని మహేష్ మాట్లాడుతూ నిరుద్యోగులపై పన్నుల బారాలు మోపడం తగదని నియామకాల దరఖాస్తులపై జీఎస్టీని వసూలు చేయడాని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ చిట్యాల మండలాధ్యక్షులు పంది నరేష్ నాయకులు అవిశెట్టి కిరణ్ జిట్టా సురేష్ జోగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.పార్టీ 100వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఎందరో మేధావులచే పార్టీ ఆవిర్భవించినట్లు తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టేందుకు స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి పోరాడిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి నిజాం నవాబుపై పోరాడి ఎన్నో గ్రామాలకు, విముక్తి కల్పించి, 10 లక్షల ఎకరాల భూమిని, పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐకి ఉందన్నారు.నాటి నుండి నేటి వరకు కార్మికులు, కర్షకులు, పేదల పక్షాన, నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ముందుండి నడిపించిన పోరాటాల ద్వారా ప్రత్యేక తెలంగాణ సాధించేందుకు కృషి చేసిందన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో పీఎం మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, గుగులోత్ రాజారాం, ఉప్పునూతల కోటమ్మ, నిమ్మల ప్రభాకర్, రాంరెడ్డి, పెంద్ర కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, ఎండి పాషా, దంతాల పద్మ రేఖ, కప్పల రాము, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కడదాక కమ్యూనిస్టుగా బ్రతికిన నిబద్ధత గల వ్యక్తి పొట్లచెర్వు రాములు

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు  జల్లెల పెంటయ్య

రామన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి):
ప్రజల పక్షాన పోరాటమై నిలిచిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్త పొట్లచెరువు రాములు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య అన్నారు. గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం మాజీ మండల కమిటి సభ్యుడు రాములు నాలుగో వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపానికి జోహార్లు అర్పించి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతూ రాములు సిపిఎం కార్యకర్తగా అనుబంధ ప్రజా సంఘాలైన ప్రజానాట్యమండలి,వృత్తి సంఘాల ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కడవరకు నిబద్ధతగా పనిచేశాడని అన్నారు.ప్రభుత్వం ఆలంబించే  ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నడిపించాడని తెలిపారు. రాములు మృతి పార్టీ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని వారి ఆశయాల కోసం పార్టీ కార్యకర్తల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి శానకొండ వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి ఎర్ర కాటమయ్య, కుటుంబ సభ్యులు పొట్లచెరువు రాధ,గాయత్రి,అంతటి నరసింహ, సాగర్ల శేఖర్,గుణగంటి మల్లేశం, శానకొండ రామచంద్రం, దావనూరి ప్రశాంత్, జల్లెల మల్లేశం, కొండగడప సుధాకర్ కొండగడప నవీన్, కొండగడప బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# కష్టజీవులకు అండ కమ్యూనిస్టు జెండా

## సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు

వేములపల్లి,డిసెంబర్ 26 (జనంసాక్షి):
కమ్యూనిస్టు జెండా కష్టజీవు లకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఐజిల్లాకార్యవర్గసభ్యులు బంటువెంకటేశ్వర్లు మండల కార్యదర్శి జిల్లా యాదగిరి లు అన్నారు.సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి పుట్టల రాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి జెండా ఆవిష్కరించారు,ఈసందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 100 ఏళ్లుగా అండగా నిలిచిన సీపీఐపార్టీ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలోప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వెన్నెల వెంకన్న కమల హాసన్ సతీష్, దళితకులపోరాట ఎండి సయ్యద్, నాయకులు వలపట్ల వెంకన్న, మధిరాల వెంకట్ రెడ్డి జేల్లాల శ్రీనివాసరెడ్డి, కత్తుల బిక్షం, జిల్లా ధనమ్మ ,వెంకన్న  సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

చిట్యాల డిసెంబర్ 26జనం సాక్షి)
ప్రతిఒక్కరిలో సేవాగుణం అవసరమని ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు.చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులోని సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న  యాచకులకు గురువారం నాడు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ  అద్యక్షుడు మేడి హరికృష్ణ  ఆధ్యర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం నేపధ్యంలో రోడ్ల వెంట ఉండే యాచకులు చలిలో ఇబ్బందులు పడుతున్నారని, సేవా గుణంతో యువకులు దుప్పట్ల  పంపిణీ చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో కనుకదుర్గ గుడి  మాజీ చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణరెడ్డి,సంస్థ సభ్యులు గడగోజు ఏల్లాచారి,జాల నరేష్,ఓర్సు శ్రీధర్,అంజనపల్లి శివసాయి,తదితరులు పాల్గోన్నారు.



**కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలకు చెందిన మన కార్యాలయం మనందరి కార్యాలయంలో చేపూరి కార్తీక్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చేపూరి కార్తీక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, అఖిల్, బచ్చనబోయిన అనిల్ యాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.**

# పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

## సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయ రాములు



పి.ఏ.పల్లి,డిసెంబర్ 26 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయ రాములు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి,నూనె కాంతా రావు, రాచమల్ల గోవిందు,సిపిఐ పార్టీ సభ్యులు,తదితరులు ఉన్నారు.

# హక్కుల సాధన త్యాగాలు కమ్యూనిస్టు పార్టీ సొంతం

## సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ



రామన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి):
హక్కుల సాధన కోసం పోరాటాలు చేసి సాధించడం త్యాగాలు చేయడం భారత కమ్యూనిస్టు పార్టీ సొంతమని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు అడుగుపెడుతున్న శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజల కోసం కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు అమలయ్యాయని, బ్యాంకుల జాతీయ కరణ జరిగిందని ఇటీవల కాలంలో జాతీయ హామీ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టం ఎనిమిది గంటల పని విధానం అనేక హక్కులు కమ్యూనిస్టు పార్టీ పోరాటం ఫలితంగా వచ్చాయని అన్నారు. అదేవిధంగా స్వతంత్ర పోరాట సంగ్రామంలో ఆ తరువాత జరిగిన అనేక  పోరాటములలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందని అన్నారు. డిసెంబర్ 30న నల్గొండ పట్టణంలోని ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా జరుగు బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య సీనియర్ నాయకులు ఊట్కూరి భగవంతు, బాలగొని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఎనూతుల రమేష్, ఊట్కూరి కృష్ణ, కళ్లెం యాదగిరి, పల్లె మల్లేష్, ఆకిటి శంకర్, రామోజీ నరసింహాచారి, కాడయ్య, ఎర్ర బిక్షపతి, సిహెచ్ మల్లేష్, మందడి యాదమ్మ, గాదె ఊశయ్య, రామోజీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## 30న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్**

మునగాల, డిసెంబర్ 26(జనంసాక్షి):

కార్మికులు కర్షకులు సామాన్య ప్రజలకు అండగా కమ్యూనిజం భావజాలంతో ఆవిర్భవించిన పార్టీ సిపిఐ అని, భారతదేశంలో తొలి రాజకీయ పార్టీ సిపిఐ అని మండల కార్యదర్శి చలంచర్ల ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చిలంచర్ల రఘునాథం స్మారక భవన్లో సిపిఐ 100 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆవిర్భవించిన నాటి నుండి పేద ప్రజల అట్టడుగు వర్గాలపై సమస్యల పై వివిధ రూపాల్లో పోరాడుతున్న ఏకైక పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, దేశ గాని శ్రీను, శేఖర్, గుండ గాని శ్రీను, శివ, మాల్సూర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు త్యాగాల చరిత్ర,పోరాటాల చరిత్ర ఎర్రజెండాది

◆ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి

**చింతలపాలెం (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం(సిపిఐ కార్యాలయం) వద్ద సిపిఐ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నారాయణరెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర,పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగదనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు,సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని అన్నారు. అనంతరం 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి,గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు,సిపిఐ నాయకులు చిత్తలూరి వీరబాబు,షేక్ జియాలుద్దీన్,గోనె అంకయ్య, అబ్దుల్ భాష,భుక్యా రామారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, భీమిశెట్టీ సత్యనారాయణ, తాళ్లూరి సత్యం, బాలచంద్రుడు, తోకల సైదులు, గొంగరెడ్డి వెంకటరెడ్డి,గంధం కొండ,గంధం మంగయ్య, షేక్ మహ్మద్ ఖాసిం,రావుల నరసయ్య,





చిత్తలూరు పుల్లయ్య,భీమిశెట్టి కృష్ణమూర్తి, సాయబల్లి,మైబు,మాహమ్మద్ జాని, నర్సయ్య,చింతిరాల నాగేశ్వరావు, రామారావు, చిలకయేసు,అంజయ్య,ఎల్లయ్య,శ్రీను,కోటిరెడ్డి,వీరబాబు,అఫ్జల్,సాయి,బాలు,సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో ఘనంగా సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ, వేడుకలు

**కోదాడ,జనంసాక్షి:** (సీపీఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతగిరి మండల కేంద్రంలో మండల యువజన సంఘం అధ్యక్షులు దేగ వీరన్న, శాంతినగర్ గ్రామంలో మండల కార్యవర్గ సభ్యులు నాగభద్రం పార్టీ జెండాలను ఎగరవేసారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల యువజన సంఘం అధ్యక్షులు దేగ వీరన్న మాట్లాడుతూ... బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకై క పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. మండల వ్యాప్తంగా సైతం పేద ప్రజల



సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు యర్రసాని రవి నాయకులు బత్తిని వీరబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయండి

జమిలి ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేస్తోంది

ప్రధాని మోడీ దేశ ఐక్యతను నిర్వీర్యం చేస్తున్నారు

అంబేద్కర్ కు అవమానం, మణిపూర్ అల్లర్లకు మోడీ ప్రభుత్వమే కారణం

సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 26 జనంసాక్షి :**



భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వాడవాడలా 100 సంవత్సరాల ఉత్సవాలు జరపాలనే జాతీయ సమితి పిలుపు మేరకు గ్రామ గ్రామాన సిపిఐ సమావేశాలు నిర్వహిస్తున్నామని డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్.జి కాలేజీ గ్రౌండ్ లో జరిగే సిపిఐ 100 సవంత్సరాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొండమల్లేపల్లి, చెన్నారం, చింతకుంట్ల, చెన్నంనేని పల్లి గ్రామాలలో సీపీఐ జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ గ్రామన సీపీఐ సభ్యత్వాల నమోదును ముమ్మరం చేశామన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ సిపిఐ మనదేశంలో పేద బడుగు బలహీన వర్గాలను చేరదీసి వారి అభ్యున్నతి కోసం కుల మత వర్గ తేడాలు లేని సమ సమాజం కోసం పోరాడిందన్నారు. సమాజంలో జమీందారీ జాగిర్దారీ వ్యవస్థలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య పెత్తం దారులు పేదలు, పేద రైతాంగంపై సాగిస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలని కార్మికులు కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించుటకు పోరాటం సాగించి విజయం సాధించిందని, బాల్చన్దార, నీ కాల్మోక్తా దొర అంటూ దొరల పంచన జీత గాడి జీవితాన్ని అనుభవించిన బడుగు జీవులకు అండగా నిలబడి పోరాటాలకు సిద్ధం చేసిందని.తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామీణ పేదలను ఐక్యం చేసి నిజాం నిరంకుశ సైన్యానికి సైతం ఎదురొడ్డి పోరాడిందని రైతాంగాన్ని కూలీల పోరుబాటలో ఆనాడు భూస్వాములు అనుభవిస్తున్న పేదల భూములు 10 లక్షల ఎకరాల భూములను పేద కూలీలకు రైతాంగానికి పంచిన చరిత్ర సిపిఐ దన్నారు.డిసెంబర్ 30న జరిగే బహిరంగ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి శేఖరాచారీ, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, చరణ్ రెడ్డి, సోమ్లా, ధర్మయ్య, వెంకటయ్య, వీరస్వామి, ఇద్దయ్య, లక్ష్మయ్య, కాశయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలు సాధించాలి

- ◆ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ◆సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ
- ◆సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్ర శేఖర్



**హుజూర్ నగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** సిపిఐ అమరవీరుల ఆశయాలు సాధించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలో సిపిఐ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరిగిపోతుందన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చాక ఆదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. వందేళ్ళ భారతదేశ చరిత్రలో సిపిఐ అనేక పోరాటాలు చేసిందని వెల్లడించారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలోని రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అంబేద్కర్ ను అవమానించిన అమీత్ షాను మంత్రివర్గం నుండి తప్పించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. రైతాంగ సమస్యలపై సమగ్ర పోరాటం చేయాలన్నారు. ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఎంతోమంది అమరులయ్యారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మందిని బలిగున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ పార్టీకి లేని చరిత్ర సిపిఐ కి ఉన్నదని తెలిపారు. దేశంలో ఆహార భద్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో హింస పెరిగిపోతుందన్నారు. మోడీ ప్రభుత్వం మేధావులను అణిచివేస్తుందని ఆవేదన చెందారు. మహిళ హక్కులను కాపాడుకోవాలన్నారు. పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని కూనీచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న జరిగే బహిరంగ సభకు జాతీయ నాయకత్వం పెద్ద ఎత్తున తరలివస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సిపిఐ కీలకపాత్ర పోషించనున్నదని తెలిపారు. ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. కాగా సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసు, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు దేవర మల్లేశ్వరి, ఏఐటిసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు, సుందరి పద్మ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, సత్యవతి, గినిరెడ్డి వెంకటరెడ్డి, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి నరసయ్య, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల రమణ, జెట్టి ప్రసాదు, పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గను పరామర్శించిన మంత్రి పొంగులేటి



**కల్లూరు డిసెంబర్ 26(జనంసాక్షి):** కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పొంగులేటి రాజేందర్ రెడ్డి-ధనలక్ష్మి దంపతుల కుమార్తె మానస నిశ్చితార్థ వేడుకల కార్యక్రమం గురువారం జరిగింది. నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం ,ఐ అండ్ పి ఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి తో కలిసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే తరుణంలో నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి సతీమణి గ్రామ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గ ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కాళ్లు చేతులకు గాయాలు కావడంతో హైదరాబాదులో ని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవల పొందారు. అనంతరం ఆమె కల్లూరు మండలంలోని స్వగ్రామం నారాయణపురం చేరుకొని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి తో కలిసి అంకిరెడ్డి కనకదుర్గ ను వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తొలుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నారాయణపురం లోని తన స్వగృహంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లగా , స్పందించిన పొంగులేటి సంబంధిత శాఖ అధికారులకు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కల్లూరు మండల పరిధి లక్ష్మీపురం (రాళ్ల బంజర) గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ దేవాలయ నిర్మాణమునకు ఆర్థిక సహాయం అందించాలని మంత్రం పొంగులేటిని గిరిజన ప్రజలు కోరారు. దీంతోమంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించినట్లు లక్ష్మీపురం గ్రామస్తులు తెలిపారు. ఇదే తరుణంలో పలువురు గిరిజన ప్రజలు మంత్రి పొంగులేటిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో జరిగే , అభివృద్ధి సంక్షేమ,పర్యటన కార్యక్రమా లకు పొంగులేటి బయలుదేరిన సందర్భంలో పలువురు పోలీసులు మంత్రి పొంగులేటికి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, తెలంగాణ ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు, ఆర్డీవో రాజేంద్ర గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ జంగం బాబ్జి ప్రసాద్, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, విద్యుత్ శాఖ ఏఈ వెంకట్.రూరల్ సీఐ ముత్తు లింగయ్య, కల్లూరు పెనుబల్లి ఎస్ఐలు డి హరిత, వెంకటేష్, పోలీస్ సిబ్బందితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శీల వెంకటరెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, ధారావత్ మోహన్ నాయక్, బొల్లం రామారావు గౌడ్, నోటి కృష్ణారెడ్డి, గుగులోత్ ప్రసాద్,యాస వెంకటేశ్వరరావు , తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ధారావత్ రవికుమార్, బొల్లం ఉపేందర్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.




## హమాలి కార్మికుల వేతన ఒప్పందంపై యాజమాన్యాల నిర్లక్ష్యం వీడాలి-యాకుబ్ షావలి

ఇల్లందు డిసెంబర్ 26 జనంసాక్షి:
ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ రైస్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్-టియుసిఐ అనుబంధం కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో, అనబత్తుల నరేష్ వీసాల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకు బ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూమురళి సెట్, శ్యామ్ సెట్ మిల్లుల పని చేస్తున్న రైస్ మిల్ హమాలీ కార్మికుల వేతన ఒప్పందం నవంబర్ 26 తో ముగిసిందన్నారు.తిరిగి నూతన వేతన ఒప్పందం కొరకు డిమాండ్ నోటీసులు, సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికి, రైస్ మిల్ యాజ మాన్యాలు వాయిదా కొరాటంలో కార్మికులకు అన్యాయం చేసుడైనని అన్నారు. ఇల్లందులో ఇప్పటికే బజారు షావుకారుల దగ్గర పనిచేసే హమాలీల వేతన ఒప్పందం ఫర్టిలైజర్ ఐరన్ మర్చంట్, వేతన ఒప్పందంలో అయిపోయాయని అన్నారు. రైస్ మిల్ వేతన ఒప్పందంలో సింగరేణి మర్చంట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకొని వెంటనే చర్చలకు పిలవాలని లేనిపక్షంలో ఈనెల 31 తర్వాత ఏ క్షణాన్నైనా కార్మికులు సమ్మెలోకి అనివార్యంగా వెళ్లక తప్పదని దీనికి రైస్ మిల్లు యాజమానులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ బ్రాంచ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ధనసరి సీతక్కని మర్యాద పూర్వకంగా కలిసిన - ఎమ్మెల్యే కోరం

ఇల్లందు,డిసెంబర్ 26 జనంసాక్షి:
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం మంత్రి ధనసరి సీతక్కను పాల్వంచ నుండి ఇల్లందు మీదుగా వెళ్తున్న మంత్రి సీతక్కను ఇల్లందు బొజ్జాయిగూడెం సమ్మక్క.సారలమ్మ గద్దెల వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఇల్లందు నియోజకవర్గం లో నెలకొన్న పలు సమస్యల గురించి ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియేలు, పట్టణ కార్యదర్శి మహ్మద్ జాఫర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి,చిట్టిబాబు,ఎస్కే జానీ,పింగళి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు

**ఘనంగా సిపిఐ 100వ వార్షికోత్సవాలు- ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం- జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర**

జూలూరుపాడు డిసెంబర్ 26 జనంసాక్షి
భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్ళ ఘన చరిత్ర ఉందని,ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 100వ జూలూరుపాడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని రహదారిపై సిపిఐ పతాకాన్ని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, %ఖఅఎట% జిల్లా కార్యదర్శి %ంఎ% నాగుల్ మీరా, సిపిఐ నాయకులు, ఎల్లంకి మధు, సొసైటీ డైరెక్టర్ కల్లోజి రజిని గార్లపాటి వీరభద్రం, సిరిపురపు వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, వల్లమల్ల సామేలు, గుండేపిన్ని మధు, కొండ వీరయ్య, యాస రోశయ్య, చాంద్ పాషా బడుగు వీరస్వామి, చిమట ముత్తయ్య, కంచర్ల రాజు,ఎల్లంకి శీను తాత నరసింహారావు,గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, పసుపులేటి పవన్, ప్రేమమ్మ, శీలం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందు పట్టణంలో వాడ వాడల్లో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

ఇల్లందు డిసెంబర్26 జనంసాక్షి:
ఈరోజు ఇల్లందు పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వేడుకలను ఎరియా వర్క షాప్, ఎస్అండ్పీసీ,21పిట్ విఠల్ రావు విగ్రహం,24ఎరియా అమరవీరుల స్థూపం, పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, కలాంజలి సెంటర్, గొపయ్య స్థూపం, ఆఫీస్ సెంట్రల్లో ఎర్రజెండా లను ఆవిష్కరించుతు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య ఏర్పాటుచేసిన పలు సభలో మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, కార్మిక హక్కుల సాధనకై ప్రజా చైతన్య పోరాటాలకై కష్టం కలిగిన ప్రతి పేదవాడి గుండెచప్పుడు ఈ ఎర్రజెండా అలాంటి ఎర్రజెండా లేదన్న వారికి కమ్యూనిస్టులు లేరని అన్న వారికి కళ్ళు తెరుచుకొని ఒక్కసారి చూడమని చెప్తున్నా అధికారం ఉన్న లేకపోయినా ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు దెవరకొండ శంకర్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాస శ్రీనివాస్, కౌన్సలర్ కుమ్మరి రవీందర్,ప్రముఖ వైద్యులు డాక్టర్ టి సుధాకర్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులొత్ కృష్ణ, బొల్లి కొమరయ్య, కొరిమి సుందర్, దాట్ల శ్రీకాంత్,మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, తాండ్ర లక్ష్మీ నారాయణ,వల్లాల రాజమౌళి, జంగంపల్లి మొజెస్, దాట్ల వేంకటేశ్వర్లు, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఇమ్రాన్, భాస్కర్, రామకృష్ణ, బజారు ఆంజనేయులు,మైఖేల్,కాకాటి రమేష్, షెక్ వళి, కమటం చంద్ర కళ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి: ఆజాద్


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు (BK-ASR) డివిజన్ కమిటీ
పత్రికా ప్రకటన
తేది:26.12.2024

చర్ల (జనం సాక్షి ): పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగా నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మావోయిస్టు పార్టీ బి కే ఏ ఎస్ ఆర్ (భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు )డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ శుక్రవారం విడుదల చేసిన లేఖలో పిలుపునిచ్చారు. ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు, భారతీయ సమాజమంతా అమిత్ షా అరెస్ట్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మనువాద సంస్థ ఆర్ఎస్ఎస్ లో చేరిన దళితులు, దళిత బుద్ధిపరులు పరివార్ నుంచి బయటకు రావాలన్నారు. అందరికీ ఆర్థిక రాజకీయ సమానత్వంతో పాటు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకితత్వం, మెరుగైన జీవనం కోసం పోరాడే అధికారం లాంటి ఎన్నెన్నో హక్కులు కల్పించేలా అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించారని గుర్తు చేశారు. ఇవన్నీ మనువాదానికి వ్యతిరేకం కావడంతో దేశాన్ని 2015 కల్లా కార్పొరేట్ ఆర్య బ్రాహ్మణ హిందూ దేశం గా మార్చే లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. దళితులు, ఆదివాసులు, మహిళలు, కమ్యూనిస్టులు, మావోయిస్టులు లాంటి విప్లవ సంస్థ లను నిర్మూలించే లక్ష్యంతో ఆపరేషన్ కథను ప్రారంభించి వందలాది మంది అమాయక ఆదివాసిలను చంపేశారని ఆరోపించారు. మనువాద సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ సంగ్ పరివార్ నుంచి ఇకనైనా దళితులు, బుద్ధి జీవులు,అన్ని వర్గాల ప్రజలు ఆ భావజాలం నుంచి బయటకు రావాలని కోరారు. కాలం చెల్లిన మనువాద వ్యతిరేక పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్ సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానించడం ఆపరేషన్ కగార్ లో భాగమేనని ఆయన పేర్కొన్నారు.